క్లుప్తంగా

సారవకోటలో గణిత ద్వాదశావధానం



గణిత ద్వాదశావధానం చేపడుతున్న తిరుపతిరావు

సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం గణిత దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణిత ద్వాదశావధానం ఆకట్టుకుంది. గణిత ఉపాధ్యాయులు, గణిత అవధాని మద్దు తిరుపతిరావు ఈ కార్యక్రమం నిర్వహించారు. పలు పాఠశాలల నుంచి హాజరై విద్యార్థులు గణితంలో చిక్కు ప్రశ్నలు వేయగా... వాటిని సులువైన పద్ధతిలో జవాబులు ఇచ్చారు. గణిత పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ ఎం.వి.రమణ తెలిపారు. హెచ్ఎం రామకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో ఉపాధి



పెరటికోళ్ల యూనిట్లను పంపిణీ చేస్తున్న ఏపీడీ, ఏపీఎం

హిరమండలం: పెరటికోళ్ల పెంపకంతో ఉపాధి పొందవచ్చని వెలుగు ఏపీడీ రమణమూర్తి, హెచ్‌డీ ఏపీఎం పార్వతి అన్నారు. మండలానికి మంజూరైన 50 పెరటికోళ్ల యూనిట్లను లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఏపీఎం వి.శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీ మాట్లాడుతూ పెరటికోళ్ల యూనిట్ ధర రూ.3,970గా నిర్ణయించినట్లు తెలిపారు. యూనిట్‌లో 8 పెట్టలు, మూడు పుంజులు ఉంటాయన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల జీవనోపాధి పెంచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఉప సర్పంచ్ బాలరాజు, సచివాలయ కన్వీనర్ నక్క ఆనంద్, సుజాత, సీసీలు శ్రీదేవి, జయంతి, అప్పన్న, అసిరయ్య పాల్గొన్నారు.

గృహోపకరణాల దగ్ధం



కాలిపోయిన టీవీ

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంటకు చెందిన గ్రామ వలంటీర్ బలగ హేమలత ఇంట్లో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో పలు విద్యుత్ ఉపకరణాలు కాలిపోయాయి. టీవీ, ఫ్యాన్లతోపాటు గృహోపకరణాలు, కొంత నగదు దగ్ధమైనట్లు తహసీల్దార్ హనుమంతరావుకు గురువారం ఫిర్యాదు చేశారు. వీఆర్వో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండల వినియోగదారుల సంఘ అధ్యక్షుడు ఏవీ సురేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వస్తువుల క్రయవిక్రయాల్లో అవగాహన ఉండాలన్నారు. వినియోగదారులకు హక్కులు, రక్షణ చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారుల హక్కులపై కరపత్రాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, హెచ్ఎం టి.కేశవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, వైస్ సర్పంచ్ వి.బాలరాజు, నాయకులు వి.చిన్నారావు, రామరావు ఆనందరావు, చిరంజీవులు తదితరరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలతో నైపుణ్యాల వెలికితీత

పొందూరు: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ పట్నాన రాజారావు అన్నారు. మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. మండలంలో మొత్తం 11 టీమ్స్ ఈ పోటీలకు హాజరయ్యాయన్నారు. కింతలి, లోలుగు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారన్నారు. హెచ్ఎం ఈశ్వర్ ఆచారి, మండల కన్వీనర్ రమణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జననేత సీఎం జగన్

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు రాష్ట్ర ప్రజలందరికీ పండగ రోజు అని స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి పుట్టిన రోజును ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోనూ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పేదలకు దుస్తులు అందించారు. ఆలయాల్లో సీఎం జగన్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: స్పీకర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: సవర ముకుందాపురంలో గిరిజన మహిళలతో కలిసి భోజనం చేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: స్పీకర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సారవకోట: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రక్తదానం చేసిన పార్టీ ప్రచార కార్యకర్తకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సారవకోట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయం ముందు 108 కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: పాతపట్నం-1 గ్రామ సచివాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: పట్టణంలోని ఫ్లైఓవర్ దిగువన ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సువ్వారి సువర్ణ



ఆమదాలవలస: స్పీకర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న శాసన స్పీకర్ తమ్మినేని సీతారాం



మెళియాపుట్టి: కొసమాలలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



పాతపట్నం: ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని నవజీవన్ అనాథాశ్రమంలో మొక్కలను నాటుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి లోతుగడ్డ తులసీవరప్రసాద్



సరుబుజ్జిలి: బూర్జ మండలం తోటవాడ సచివాలయం వద్ద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సచివాలయం కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు



ఆమదాలవలస: పట్టణ శివారులోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న కోట గోవిందరావు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: కొత్తూరు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, నాయకులు



కొత్తూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పార్టీ నేతలు



జలుమూరు: మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: మండల కేంద్రంలో సీఎం పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: స్థానిక గ్రేస్ అనాథ శరణాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: స్థానిక గ్రేస్ అనాథ శరణాలయంలో కేక్ కట్ చేస్తున్న మండల ప్రత్యేక ఆహ్వానితుడు తూలుగు తిరుపతిరావు



కొత్తూరు: హైదరాబాద్‌లోని నాగారంలో కేక్ కట్ చేస్తున్న సిద్దిపేట జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తడక జగదీశ్వగుప్త



కొత్తూరు: గూనభద్ర ఆర్ఆర్ కాలనీలో కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు



పాతపట్నం: పాతపట్నంలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్

పేద విద్యార్థులకు డిజిటల్ విద్య



నరసన్నపేట: విద్యార్థులతో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు

- ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



హిరమండలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

నరసన్నపేట: పేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందజేస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 196 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కూళ్ల రూపురేఖలు మారాయన్నారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్ బూరల్లి శంకర్, ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు, వార్డు సభ్యులు బీఎల్ శర్మ, ఎంఈఓలు పేడాడ దాలినాయుడు, యు.శాంతారావు, హెచ్ఎం వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, పొన్నాన దాలినాయుడు, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, పి.సాయి ప్రసాద్, అవ్వ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సారవకోట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పంపిణీ చేశారు. ఎంఈఓ రమణ, హెచ్ఎం రామకృష్ణ, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, సాధు సతీస్, మాజీ సర్పంచ్ గొర్లె ఢిల్లీరావు పాల్గొన్నారు.

పాతపట్నం: మండల కేంద్రంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండలంలో మొదటి విడతలో 340 ట్యాబ్‌లు వచ్చాయని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఎంఈవో-2 సీహెచ్ శ్రీధర్, హెచ్ఎం ఎస్.వైకుంఠరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ సూర్యం, ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి, పారాపురం సర్పంచ్ కుంచాల రత్నాలు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ సారిపల్లి నిరూష, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పార్టీ మండల కన్వీనర్ పంకజ్‌దాస్, ఎంపీటీసీలు వనుము లక్ష్మీనారాయణ గండివలస రత్నాలు, ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు, హెచ్ఎం గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి విద్యార్థులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. తహసీల్దార్ బి.మురళీమోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, హిరమండలం, ఎల్.ఎన్.పేట పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, కొల్ల కృష్ణ, హెచ్ఎం టి.కేశవరావు, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సారవకోట: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: ట్యాబ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కేజీబీవీల్లో 'పంచతంత్ర' అమలు చేయాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఏపీసీ జయప్రకాశ్

పోలాకి (నరసన్నపేట): కేజీబీవీల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు వీలుగా అమలు చేస్తున్న వంద రోజుల పంచతంత్ర కార్యక్రమాలు విధిగా అమలు చేయాలని ఏపీసీ రోణంకి జయప్రకాశ్ అన్నారు. పోలాకి మండలం గంగివలస కేజీబీవీని గురువారం తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారనే దానిపై ఆరా తీశారు. చదువులో వెనకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంద శాతం రిజల్ట్ రావాలన్నారు. అనంతరం భోజన మెనూ అమలు తీరును పరిశీలించారు. కేజీబీవీ భవనాల చుట్టూ ఉన్న మురుగు నీటిని తరలించాలని, అవసరం మేరకు ఎస్ఎంఎఫ్ నిధులు వినియోగించాలన్నారు.